వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 28 జులై 2023


## ప్రజా ప్రయోజిత మరియు న్యాయ సేవలపై అవగాహన సదస్సు



**కడప లీగల్, జులై 27, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.అన్నపూర్ణ ఆధ్వర్యంలో కడప శాశ్వత లోక్ అదాలత్ మరియు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఇన్‌ఛార్జి ఎం.ప్రదీప్‌కుమార్ ప్రజా ప్రయోజిత మరియు న్యాయ సేవలపై జిల్లా అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవలు శాశ్వత లోక్ అదాలత్, పార్టీల మధ్య వివాదంలో ఉన్న విషయాన్ని సామరస్యపూర్వక పరిష్కారం ద్వారా లేదా అర్హతల ఆధారంగా పరిష్కరిచడం జరుగుతుందన్నారు. రవాణా, పోస్టల్, విద్యుత్తు, ప్రజాసంరక్షణ, ఆసుపత్రి సేవలు, బీమా, బ్యాంకింగ్, జాతీయ గ్రామీణ తదితర సేవలు కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజంపేట ఆర్‌డిఒగా రామక్రిష్ణారెడ్డి

**రాజంపేట అర్బన్, జులై 27 ప్రభాతవార్త**



జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డిని కలిసిన ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి

రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా రామక్రిష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజంపేట సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న పర్మాన్ అహ్మద్‌ఖాన్ పదోన్నతిపై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి ఆర్‌డిఒగా సోమశిల యూనిట్-4 స్పెషల్ డిప్యూటి కలెక్టర్ భాస్కర్‌ను కలెక్టర్ నియమించారు. నేపథ్యంలో ఆదోని, నంద్యాలలో ఆర్‌డిఒగా పనిచేసిన రామక్రిష్ణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నూతన ఆర్‌డిఒ శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. రాజంపేటకు బదిలీపై వచ్చిన రామక్రిష్ణారెడ్డి జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ డివిజన్‌లో రెవెన్యూపరంగా ఉన్న సమస్యలను చర్చించారు.

# కడప, అన్నమయ్య జిల్లాల్లో తగ్గిన నేరాల శాతం

### నేర సమీక్షా సమావేశంలో ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి - గంజాయి సాగు కట్టడికి పటిష్ట చర్యలు

### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు - నియంత్రణలో శాంతిభద్రతలు

**కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త:**

కడప, అన్నమయ్య జిల్లాకు చెందిన రేంజ్ డీఐజీ, ఎస్పీలు, సెబ్ అడిషనల్ ఎస్పీతో పాటు పోలీసు అధికారులతో గురువారం ఆంధ్రప్రదేశ్ డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి కడప జిల్లా ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వేల మంది మిస్సింగ్ అనేది పూర్తిగా అవాస్తవం, ఆరోపణలు చేసే ముందు నివేదికలు చూసి మాట్లాడాలి. ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం నమోదైన 26వేల మంది మిస్సింగ్ కేసులలో 23,400 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. 2019కి ముందు రిపోర్టు అయిన వాటిలో మిగిలిన 1542 కేసులు ప్రతి ఏడాది కలవడం వల్ల దాదాపు 4వేల కేసులు అదనంగా కనపడుతున్నాయి. ఇంకా కేవలం 2705 మందిని మాత్రమే గుర్తించాల్సి ఉంది. వివిధ కారణాల రీత్యా మిస్సింగ్ కేసులు నమోదు అవుతున్నాయి. ఎవరైతే ఇలా మాట్లాడుతున్నారో గణాంకాలను జాగ్రత్తగా చూడాలి. సామాజిక ఘర్షణ, కుటుంబ సభ్యులతో విబేధాలు, పరీక్షల్లో ఫెయిల్ కావడం, యువకుల పట్ల ఆకర్షణ, ప్రేమ వ్యవహారం, తదితర కారణాలతో వెళ్తున్నారని డీజీపీ తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిపోయిన వారు తిరిగి వెనక్కి వచ్చేస్తారని, అందువల్లనే 2019 నుంచి పాత సంవత్సరాలవి కూడా కలిపితే 26వేలుంటే 2007 మంది మిగిలారన్నారు. కానిస్టేబుళ్ల నియామకంపై కోర్టుకు వెళ్లడంతో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఎస్సై అభ్యర్థుల నియామకం క్లియర్ అయిందని డీజీపీ సూచించారు. తొలి దశలో 100 మంది డీఎస్పీలు, సూపర్ న్యూమరరీగా పని చేస్తున్నందున వాళ్లని మొదట రెగ్యులరైజ్ చేశామని ఇచ్చిన తరువాత వంద ఖాళీలు ఏర్పడ్డాయి. 2009 బ్యాచ్‌కు చెందిన ఎస్సైలు కూడా పదోన్నతులపై వినతి పత్రం అందించారు. కొన్ని రేంజ్‌లలో ఎక్కువ, కొన్ని రేంజ్‌లలో తక్కువగా పదోన్నతులు లభించడంతో చాలా మంది మిగిలిపోయారనే ప్రక్రియ పూర్తి చేశాం. తద్వారా వంద మందికి సీఐలుగా పదోన్నతి లభించనుంది. వాటిపై రేంజ్ డీఐజీలు ప్రక్రియ ప్రారంభించారు. తద్వారా మరో 200 మందికి ఎస్సై నుంచి సీఐగా పదోన్నతలు లభించనున్నాయన్నారు. దీంతో మొత్తం 200 మందికి పదోన్నతులు కల్పించడం జరుగుతుందన్నారు.

**గంజాయి సాగు కట్టడికి పటిష్ట చర్యలు**

గత 8 సంవత్సరాలతో పోల్చితే ఈ 2 సంవత్సరాలలో కాలంలోనే గంజాయిపై దాడులు ముమ్మరంగా చేస్తున్నామని, రాష్ట్రంలో ఏ మర్డర్ జరిగినా, రౌడీషీటర్ పోయిన లేదా బార్‌లో కొట్టుకున్నా వారంతా గంజాయి తాగుతున్నారని నిరాధారమైన వార్తలు రాస్తున్నారని డీజీపీ తెలిపారు. జిల్లా పోలీసు అధికారులతో చర్చించామని చాలా కేసులకు ఎలాంటి సంబంధం లేదని, బాపట్లలో చిన్నపిల్లాడి కేసులో కూడా గంజాయి తాగారని అలాంటిదేమీ లేదన్నారు. ఆయా కేసులకు సంబంధించి ఎస్పీలతో మాట్లాడాలని డీజీపీ మీడియాకు సూచించారు.



**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు**

ఏపీ పోలీసు శాఖ రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న ప్రయోగాలు చేస్తూ బ్లాక్ స్పాట్‌లు గుర్తించి ఆర్డీవో, సంబంధిత రోడ్డు ఇంజినీరింగ్ సిబ్బందితో నిత్యం జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు నిరంతరం వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్, ప్రత్యేక అవగాహన సదస్సులు, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెంచడం ద్వారా 36 శాతం రోడ్డు ప్రమాదాలను అదుపు చేయడం జరితిందన్నారు.

దిశ యాప్‌తో నేరాలు చాలా వరకు నియంత్రణలోకి వచ్చాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు దిశా యాప్‌కు పిర్యాదులుగా బాగా వస్తున్నాయన్నారు. వాటిని పరిష్కరించడంతో నేరాలు తగ్గుతల కనిపించిందని తెలిపారు.

**కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్**

కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని దీని ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గుర్తించిన 122 కేసుల్లో వంద కేసుల విచారణ పూర్తయింది. మహిళలపై నేరాలు, పోక్సో కేసులు మరియు ఇతర తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను పైలెట్ ప్రాతిపదికన గుర్తించి అత్యంత పకడ్బందీగా కేసు విచారణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ వంద కేసుల్లో డెత్ పెనాల్టీ మొదలుకొని 30 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వరకు న్యాయస్థానం నిందితులకు జైలు శిక్షలు విధించడం జరిగతిందన్నారు.

**నియంత్రణలో శాంతిభద్రతలు**

ఉమ్మడి కడప జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. అంతేకాకుండా నేరాలు నియంత్రణే లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరాల గణాంకాలతో పోలిస్తే 6 నెలలలో నేరాలు గణనీయంగా తగ్గాయి. నేరాల నియంత్రణకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్రైం తగ్గుముఖం పట్టడానికి అధికారుల కృషి అభినందనీయమన్నారు.

**వైఎస్ఆర్ జిలల్లాలో గణనీయంగా తగ్గిన నేరాల శాతం**

వైఎస్ఆర్ జిల్లాలో శరీర ఘాత నేరాలు గత ఏడాదితో పోలిస్తే 44 శాతం తగ్గాయి. 2022 జూన్ నెల వరకు 571 నమోదు కాగా ఈ ఏడాది జూన్ నెల వరకు 322 నమోదయ్యాయి. చోరీ కేసుల్లో భారీ తగ్గుల నమోదైందని ఈ ఏడాది జూన్ నెలకు 157 నమోదై 30 శాతం తగ్గుల నమోదైందన్నారు. గత ఏడాది జూన్ నెల వరకు 284 రోడ్డు ప్రమాద కేసులు నమోదై 36 శాతం తగ్గదల నమోదైంది.

**మహిళలపై నేరాలలో తగ్గుదల**

మహిళలపై నేరాలకు సంబంధించి గత ఏడాది జూన్ నెల వరకు 385 నమోదు కాగా ఈ ఏడాది జూన్ నెల వరకు 319 నమోదయ్యాయని 17 శాతం తగ్గుదల నమోదైందని తెలిపారు.

**అన్నమయ్య జిల్లాలో తగ్గిన నేరాలు**

గత ఏడాది ప్రదమార్థంతో పోల్చితే ఈ ఏడాది అన్నమయ్య జిలల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. 2022 జూన్ వరకు 3505 కేసులు నమోదు కాగా 2023 జూన్ వరకు 2979 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఇటీవల బాపట్ల, ఒంగోలులో యాదృచ్ఛికంగా జరిగిన ఘటనలు, అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందది. గంజాయి మత్తులో చేశారనడం పూర్తిగా అవాస్తవమన్నారు. ఏదైనా రాసేముందు జిల్లా ఎస్పీలతో వివరణ తీసుకోవాలని సూచించారు.

**సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు**

సైబర్ నేరాల నియంత్రణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా సైబర్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలోని సైబర్ సెల్ మరియు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడంతో పాటు సీనియర్ అధికారి పర్యవేక్షణలో సిబ్బందికి సైబర్ నేరాల నియంత్రణ కోసం కీలకమైన అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించి సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రధాన కార్యాలయంలో సోషల్ మీడియా మోనిటరింగ్ సెల్‌ను ప్రారంభించబోతున్నామన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో కడప, అన్నమయ్య జిల్లాల రేంజ్ డీఐజీ, ఎస్పీలు, ఏఎస్పీలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ నాగార్జున రెడ్డి

**వీరబల్లి, జూలై 27 ప్రభాతవార్త :**



విద్యుత్ శాఖ నియంత్రణ మండలి ఛైర్మన్ సివి నాగార్జున రెడ్డి తన సొంత గ్రామమైన వీరబల్లి మండలం గడిగోట పంచాయతీలోని యడపల్లి గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దూర్ కస్పాలో భారతీయ స్టేట్ బ్యాంకును ప్రారంభించారు అదేవిధంగా యడపల్లిలో నిర్మించిన సిసి రోడ్డును, మాండవ్య నది పై నిర్మించిన కాజువేలను ఆయన గురువారం ప్రారంభించడం జరిగింది. అనంతరం యడబల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తున్నదన్నారు. ప్రజల అభివృద్దే ధ్యేయంగా పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకుని పరిపాలన నిర్వహిస్తున్నారన్నారు. విద్యుత్ వినియోగంలో ప్రజలకు రైతులకు పారిశ్రామిక రంగాలకు విద్యుత్ కొరత లేకుండా సరైన మార్గంలో అవసరాన్ని బట్టి సరఫరా చేస్తున్నారన్నారు. విద్యుత్‌లో ఎటువంటి అంతరాయం రాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న దన్నారు. ప్రస్తుతం జగన్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. ఈ పరిపాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయపడడం జరుగుతుందన్నారు ముఖ్యంగా వీరబల్లి మండలంలోని వింగిమల్ల పంచాయతీలో కోట్ల రూపాయలతో విద్యుత్ పవర్ ప్రాజెక్టును నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు దీంతో భారత దేశంలోనే వీరబల్లి మండలం ప్రఖ్యాతికి ఎక్కుతుందన్నారు అదేవిధంగా గడిగోట ప్రాంతంలో కూడా విద్యుత్ ప్రాజెక్టును నిర్మించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీంతో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ పవర్ ప్రాజెక్టు యం.డి. రమణా రెడ్డి, ఏ.పి.యస్.పి. సి.యల్ యం.డి కమలాకర్ బాబులను నాగార్జున రెడ్డి స్థానిక వైసిపి నాయకులు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు గాలివీటి. విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి), స్థానిక గ్రామస్తులు కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు, ఎంపిడిఓ మల్లీశ్వరి, గడికోట గ్రామ సర్పంచ్ సుబ్బారాయుడు, నారాయణస్వామి, ఎంపీటీసీ జ్యోతిర్మయి , పిచ్చిరెడ్డి, నాగూర్ రెడ్డి, ధర్మారెడ్డి, రాఘవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, గడికోట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అత్యంత ఘనంగా గంధపు పీరు బాసికం మెరువని





**చిన్నమండెం, జులై 27ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో జిల్లాలోనే అత యంత ఘనంగా జరిగే మొహారం పండుగ ఉత్సవాలలో భాగంగా జరిగే మొహారం పండుగ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పీరు బాసికం మెరువని అత్యంత ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా బాసికం ఇచ్చు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏజాస్ అలీఖన్ ఇంటి నుంచి రాత్రి 10 గంటలకు కడప దర్గా గురువు హజ్రత్ అరిఫుల్లా హుస్సేని చదివింపులు చేసి బాసికం మెరువని ప్రారంభిస్తారు. అక్కడి నుండి బాసికాన్ని, పం జాబీ, బళ్లారి డ్రమ్ము వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమా లు మధ్య పురవీధులలో ఊరేగింపు తెల్లవారుజామున బాసికాన్ని గంధపు పీరుకు అలంకరిస్తారు. పాత మసీదు వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఉ త్సవాలలో పంజాబీ, బళ్లారి డ్రమ్స్, సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకర్షణగా నిలవనున్నాయి. శనివారం రాత్రి కొబ్బరి దివిటీల మధ్య గంధపు పీరు మెరువని జరుగుతుంది. ఈ రెండు రోజులు ముస్లిం సోదరులు ఎక్కడ ఉన్న ఈ పండు గకు తరలివస్తారు. ఇందులో భాగంగా స్థానికులే కాకుండా మహారాష్ట్ర, చెన్నై, తెలంగాణ, కర్ణాటక, గల్ఫ్ నుండి కూడా ముస్లిం సోదరులు

## సెల్‌ఫోన్ల చోరీ కేసులో ఐదుగురి అరెస్టు

**మదనపల్లెక్రైం, జులై 27 ప్రభాతవార్త :**

సెల్‌పోన్ల చోరీ కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా తెలిపారు. గురువారం స్థానిక వన్‌టౌన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. మదనపల్లెలో కొద్ది రోజులుగా సెల్‌పోన్లు చోరికి గురవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్టణంలోని పూలవీదికి చెందిన ఈశ్వర్ సాయికుమార్, త్యాగరాజవీధికి చెందిన మహమ్మద్ ఫజిల్ హుస్సేన్, పోతులప్పవీధికి చెందిన గోయల్ అక్షయ్‌కుమార్ అలియాస్ బంటి, కలికిరికిచెందిన సాయినరసింహా, పనసమాకులపల్లెకు చెందిన యుగందర్‌లు చోరికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా గుట్టు బయటపడిందన్నారు. వీరిందరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి వారినుంచి రూ.5లక్షలు, 17సెల్‌పోన్లు స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిహరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

## ఇసుక అక్రమ రవాణా తగదు

### తెలుగుదేశం నాయకులు

**వేంపల్లె, జూలై 27, ప్రభాతవార్త ః**



వేంపల్లె పాపఘ్ని నది నుండి ఇసుక అక్రమ రవాణా చేయడం తగదని టీడీపీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్ అన్నారు. గురువారం పాపఘ్ని నదిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను తెదేపా నాయకులతో కలిసి ఆయన అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే పోలీసుస్టేషన్‌లో అప్పగిస్తామని హెచ్చరించారు. దీంతో వాహ నదారులు అక్కడ నుండి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా మాజీ కార్యదర్శి శేషారెడ్డి, మాజీ వార్డు సభ్యుడు క్రిష్ణారెడ్డి, గోటూరు నాగభూషణం, క్లస్టర్ ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ, మండల మైనార్టి ఉపాధ్యక్షుడు ఇలియాస్, మండల మైనార్టి ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, హబీబ్, శివయ్య, అల్లాబకాష్, సీనియర్ నాయకుడు సంటెన్న, ఈశ్వరయ్య, మాబువలి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ హెచ్చరిక బోర్డు తొలగింపు

**- మళ్లీ మళ్లీ భూ ఆక్రమణ - చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**సిద్దవటం, జులై 27, ప్రభాతవార్త:**



విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణ జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు రోజు రోజుకు అధికమవుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వ భూమి ఆక్రమణ జరుగుతోందని సిద్దవటం హెడ్ క్వార్టర్స్‌కు 5 కి.మీ లోపల ఉన్నదని స్థానికుల పిర్యాదు మేరకు జిల్లా కలెక్టరు కార్యాలయానికి రెఫరెన్స్ నెంబరును అప్పటి సిద్దవటం తహసీల్దారు మహబూబ్ చాంద్ సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పొలం సర్వే నెంబరు 568/5లో 1.05 ఎకరాలు విస్తీర్ణం ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కావడంతో మళ్లీ ఆక్రమణలు జరగకుండా ఉండడానికి ప్రభుత్వ భూమిలో ఎవరైనా వ్యక్తులు ప్రవేశించినా లేదా ఎటువంటి పనులు చేపట్టిన చట్టరీత్యా శిక్షార్హులవుతారని ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును తొలగించి ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించి ఆక్రమణ జరుగుతున్న ఎటువంటి చట్టరీత్యా చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకోకుండా ఉండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ప్రభుత్వ భూములు ఆక్రమనలు ఆగేటట్లు లేవని పలువురు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.




## గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధి జగనన్న లక్ష్యం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జూలై 27 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉప్పరపల్లె గ్రామంలో సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమంతో పాటు గ్రామ అభివృద్ధి ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పరిష్కారం గాని సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరం పరిష్కారం చూపుతామన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వము నుండి ప్రజలకు కావలసిన సేవలను ఉచితంగా అందిస్తూ 11 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నామన్నారు. అర్హత గల వారికి రేషన్ కార్డు మంజూరు క్యాస్ట్ ఇన్కమ్ జనన మరణ ధ్రువీకరణ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ పత్రాల వల్ల సంక్షేమ పథకాలకు ఎంతోమంది లబ్ధిదారులు అవకాశం పొందారనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి మండలాధ్యక్షుడు అనబోయిన శేఖర్ యాదవ్ సర్పంచ్ రమణారెడ్డి ఎంపిటిసి మాధవి ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు జగనన్నతోనే సాధ్యం

### ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**చాపాడు, జులై 27 ప్రభాతవార్త :**



సంక్షేమ పథకాల అ మలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యమ ని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపా రు. గురువారం గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీరాముల పేట ఎస్సీ కాలనీ, పెద్ద గురువలూరు గ్రామాలలో నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి ఈ సందర్భంగా నాగిరెడ్డి తో కలిసి ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన హామీల ను నెరవేర్చడంతో ప్రజల ముందుకు ధైర్యంగా వెళుతున్నామన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతు న్నాయన్నారు. 2024 ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీకి జగన్మోహన్ రెడ్డి చేతిలో భూస్థాపితం తప్పదు అన్నారు అభివృద్ధి సంక్షేమంపై తెలుగుదేశం పార్టీకి మాట్లాడే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ. లక్ష్మయ్య, సర్పంచ్ పాలగిరి రాజేష్ రెడ్డి, పాలగిరి వేమారెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## 12 బస్తాలు బియ్యం స్వాధీనం

**దువ్వూరు, జులై 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామం వద్ద గురువారం 12 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. గ్రామ సమీపంలో రోడ్డు పక్కన నిల్వ చేసి ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 600 కేజీలు ఉన్న ఈ బియ్యాన్ని దువ్వూరు రెవెన్యూ సిబ్బందికి అప్పగించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రొద్దుటూరులో పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభం

ప్రొద్దుటూరు,జూలై 27

ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు పట్టణంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మైదుకూరు రోడ్డులో ప్రత్యేకంగా ప్రధానమంత్రి ప్రసంగాన్ని రైతులు వీక్షించేందుకు వీలుగా టీవీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో 1.25 లక్షల పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారన్నారు. అంతేగాకుండా సల్ఫర్ కోటెడ్ యూరియాను కూడా ఆవిష్కరించారన్నారు. ప్రధానమంత్రి సమ్మాన్ నిధి కింద 14 విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేశారన్నారు. అలాగే 3600 కోట్ల రూపాయల నిధులతో రాజస్థాన్ లో 12 వైద్య కళాశాలలను, రాజస్థాన్‌లో 250 కోట్ల రూపాయల నిధులతో ఆరు ఏకలవ్య మోడల్ పాఠశాలలను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమాలన్నిటిని రైతులు టీవీ ద్వారా తిలకించి మోడీ పరిపాలన పట్ల ఆయన అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సమృద్ధి కేంద్రాల నిర్వాహకులు ఎం రమణారెడ్డి, మురికి మల్లికార్జున్ రావు, ఎన్ నాగ సుబ్బారెడ్డి, వెంకట సుధాకర్ రెడ్డి, మోపూరు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి , ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పి. సుబ్రహ్మణ్యం, జిల్లా డాక్యుమెంట్ రైటర్ అధ్యక్షుడు శరత్ బాబు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పార్టీ నాయకులు సుబ్బయ్య, రామచంద్రుడు, మహిళా మోర్చా నాయకురాలు సుప్రజ, చైతన్యవాణి, సింగపూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్యేపై ప్రవీణ్ విమర్శలు

## వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

ప్రొద్దుటూరు,జూలై 27 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేవలం రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై ప్రవీణ్ అసూయతోనే పదేపదే విమర్శలు చేస్తున్నారని వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విరుచుకుపడ్డారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సంక్షేమం జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రవీణ్‌కు అసూయతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదల ఇంటి పట్టాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 500 ఎకరాలు రెండు వందల కోట్లతో కొనుగోలు చేసిన సంగతిని గుర్తు చేశారు. అందులో భాగంగా 24 వేల మందికి ఇంటి పట్టాలు అందించామని ఇప్పటికే పూర్తయిన ఇళ్ల అధికారులకు తాళాలు అందించిన చిత్రాలను ప్రదర్శించారు. ఇప్పటికే 16 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టామని ప్రతి ఇంటికి 1 లక్ష 80 వేల రూపాయలు మంజూరు చేశామని, క్షేత్రస్థాయిలో ఏమి తెలుసుకోకుండా అసూయతో ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం ప్రవీణ్‌కు తగదన్నారు. ఆసుపత్రి అభివృద్ధి ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధి అయిదు ప్రధాన కాలువల ఆధునికరణ త్రాగునీటి పైప్ లైన్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు గాంధీ పార్కు నాలుగు కోట్లతో అత్యంత సుందరవణంగా తీర్చి దిద్దిన సంగతి తెలియదా అని ప్రశ్నించారు ఇంత అభివృద్ధి జరుగుతున్న ప్రవీణ్ కళ్ళకు కనపడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల మునుపెన్నడే జరిగిన విధంగా ప్రజలకు ఎంతో ఆర్థికంగా మేలు జరిగిన సంగతి గుర్తు చేశారు గత ప్రభుత్వ పాలనలో చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేశారా అని ప్రశ్నించారు. చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి ఓర్వలేక అసూయ ద్వేషాలతో సత్య దూరమైన విమర్శలు చేయడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు.

# కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించిన పి.యం.

## వీక్షిస్తున్న రైతులు, బిజెపి నాయకులు

మైదుకూరు,జూలై 27 ప్రభాతవార్త :



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం దేశవ్యాప్తంగా 1లక్ష 25వేల కిసాన్ సమృద్ధి కేంద్రాలను దేశానికి అంకితం చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి 14వ విడత డబ్బులు విడుదల చేశారు. అనేక ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించి అన్ని వసతులతో ప్రారంభించారు.ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అన్ని మండలాల్లోని కిసాన్ సమృద్ధి కేంద్రాలలో టీవీలు ఏర్పాటు చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు పాల్గొన్నారు. అనంతం అయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయ అవసరాల కోసం వివిధ సామాగ్రి కోసం అనేకచోట్ల వెతికి అధిక ధరలకు కొనేటటువంటి పరిస్థితి ఉండేదని కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన కిసాన్ సమృద్ధి కేంద్రంలో రాబోవు రోజులలో వ్యవసాయానికి సంబంధించిన యూరియా కావచ్చు, పురుగుమందులు కావచ్చు, వ్యవసాయ పరికరాలు కావచ్చు అన్ని వన్ స్టాప్ అన్న విధంగా ఒకే చోట లభించే సదుపాయాన్ని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారు. అంతేకాకుండా అన్నిచోట్ల ధరలు ఒకే రకంగా ఉండే విధంగా ధరల పట్టిక ఉంటుందని తద్వారా రైతులకు సమయము, డబ్బు ఆదావుతుందని అన్నారు. ఈ సదుపాయం రైతు సోదరులకు ఎంతో ప్రయోజనకరం గా ఉంటుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రసన్న, మైదుకూరు మండల అధ్యక్షులు రామకృష్ణ, కిసాన్ మోర్చా రఘునాథ్, కిసాన్ ఫిరోజ్, శివారెడ్డి, రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ రామయ్య మృతి

## నివాళులర్పించిన పలువురు నాయకులు, అధికారులు, పాత్రికేయులు

బద్వేలు అర్బన్, జూలై 27

ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని సీనియర్ పాత్రికేయుడు పందుగాయల రామయ్య (47) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలలోకి వెళితే గత 20 సంవత్సరాలు పైబడి వివిధ పత్రికలలో పనిచేసిన పందుగాయల రామయ్య పలువురు అధికారులు, నాయకులు, ప్రజలలో మంచి గుర్తింపు పొందారు. రామయ్య రోజు మాదిరే బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రించిన రామయ్య తెల్లవారేసరికి కానరాని లోకాలకు పోవడం పట్ల వారి కుటుంబం అంతా దిగ్భ్రాంతికి గురైంది. రామయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు కలరు. పిల్లల బాధ్యత తీరక ముందే తండ్రి మృత్యువాత పడడంతో తల్లీ బిడ్డలు తీవ్ర రోదనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, బలిజ సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డివి), సురేంద్ర, వెంకట సుబ్బయ్య, భూమిరెడ్డి వెంకటేష్, కిషోర్, కొంకుల రాంబాబు, నానబాల వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు సాయి కృష్ణ, 16వ వార్డు లకిడి విజయ భాస్కర్, మురళి, సురేష్, మైనారిటీ నాయకులు షేక్ మహబూబ్ బాష (బిగ్‌బాస్), నూరుల్లా బాష, జహంగీర్ బాషాతో పాటు పలు శాఖల అధికారులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పలువురు రామయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం రామయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# అద్దె గదులకు వేలంపాట

మైదుకూరు, జూలై 27 ప్రభాతవార్త

మైదుకూరు టౌన్ పరిధిలోగల జిల్లా పరిషత్ కడప వారి యొక్క 3షాపింగ్ కాంప్లెక్స్ లకు ఆగష్టు 1వతేదిన ఉదయం 10గంటలకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం కడప లోని డి పి ఆర్ సి బిల్డింగ్ నందు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు.గతంలో పాడిన వారి గడువు ముగియడంతో ఈ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున వేలంలో పాల్గొను వారు 5వేల రూపాయల ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెనని తెలిపారు. అలాగే వేలంలో పాడినవారు 2లక్షల రూపాయల అడ్వాన్సును నాలుగు దపాలుగా చెల్లించవలెనని తెలిపారు.

# మణిపూర్ బాధితులకు మద్దతుగా నిరసన

పోరుమామిళ్ళ, జూలై 27

ప్రభాతవార్త :



పోరుమామిళ్ళ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న దమనకాండకు వ్యతి రేకంగా బాధితులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఇండ్లా రామసుబ్బయ్య మాట్లాడుతూ కుల, మతాలకు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వాలు శాంతియుత పరిస్థితులు తీసుకురావాలన్నారు. గిరిజన తెగలకు మణిపూర్‌లో జరుగుతున్న దురాఘతాలపై నోరు మెదపకపోవడం చాలా దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోకుండా బాధితులు ఎంతో కష్ట నష్టాలకు గురవుతుంటే మౌనం వహించడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇండ్లా రాజమ్మ, ఖాసిం ఖాన్, నాగూర్ వల్లి, డప్పు కళాకారుల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రామలక్ష్మమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

చాపాడు, జూలై 27 ప్రభాతవార్త :



స్థానిక స్త్రీ శక్తి కార్యాలయ సముదాయం నందు గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ సంవత్సరం మార్చి వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో 6 కోట్ల 85 లక్షల రూపాయలతో 1538 పనులు ఉపాధి ద్వారా చేపట్టినట్లు అధికారులు తెలిపారు చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ జవాబుదారీతనం పారదర్శక సంస్థ ఆధ్వర్యంలో 22 గ్రామపంచాయతీలలో 12వ తేదీ నుండి 24వ తేదీ వరకు సామాజిక తనిఖీ సిబ్బంది చేసిన పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఆయా గ్రామాల సచివాలయాలలో సభలు నిర్వహించారు. సామాజిక తనిఖీ లో భాగంగా11000 రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరత్నమ్మ. జిల్లా విజిలెన్స్ అధికార( ఉపాధి) యోగానంద రెడ్డి, మైదుకూరు క్లస్టర్ ఏపీడి మైథిలి, మండల పరిషత్ అధ్యక్షులు టి లక్ష్మయ్య, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఈవోపీఆర్డి రాధాకృష్ణ వేణి, పంచాయతీరాజ్ ఇంజనీరు ఈశ్వరయ్య. ఏపీఓ, పద్మారాణి. ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఇందిరా ప్రియదర్శిని. స్టేట్ రిసోర్స్ పర్సన్ లక్ష్మీనారాయణ. డిఆర్పీలు, క్షేత్ర, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును మనం సద్వినియోగం చేసుకుందాం

వాల్మీకిపురం, జూలై 27 ప్రభాతవార్తః



రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కును మనం సద్వినియోగం చేసుకుందామని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వెంకటరమణ, మండల తెదేపా అధ్యక్షులు గుర్రం మల్లికార్జునరెడ్డిలు అన్నారు. గురువారం వాల్మీకిపురం పట్టణంలోని బజారు వీధిలో గ్రామ బీఎల్ఓ , తెదేపా ఆధ్వర్యంలోని బీఎల్ఏల సహాయంతో తెదేపా నాయకులు మై టీడీపీ యాప్ ద్వారా హౌస్ మ్యాపింగ్‌తో పాటు ఓటరు జాబితాను సరిచూశారు. ఈసందర్భంగా తెదేపా రాజంపేట పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాంధీపేట రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటరు జాబితాలో తప్పులు దొర్లడం బాధాకరమన్నారు. బీఎల్ఓలు అత్యంత బాధ్యతతో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు తెలుసు కుని ఎవరైనా మరణించి ఉన్న, వారు లేకపోయినా ఇలాంటి వివరాలను మై టీడీ పీ యాప్ ద్వారా నమోదు చేశారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తెదేపా నాయకులు కోసూరి చంద్రమౌళి, రమేష్, ఆదినారాయణ, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనలను ఖండించలేని ఏపీ ప్రాంతీయ పార్టీలు

## కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పిఎండి నజీర్ అహ్మద్

ప్రొద్దుటూరు,జూలై 27

ప్రభాతవార్త :



గత కొన్ని రోజులుగా మణిపూర్లో మానవతా విలువలకు తిలోదకాలు ఇచ్చి జరుగుతున్న మారణ హోమాన్ని ఏపీలోని ప్రాంతీయ వైసిపి టిడిపి జనసేన పార్టీలు ఖండించకపోవడం మానవత్వం లేని రాజకీయ మరుగుజ్జు పార్టీలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిఎండి నజీర్ అహ్మద్ విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వానికి భయపడుతున్నాయని విమర్శించారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం పై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తామని వైసిపి ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించడం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. గుజరాత్ అల్లర్లను, మారణ హోమాన్ని మణిపూర్ మంటలు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి సర్కార్ వల్ల మణిపూర్ లో దళిత, క్రైస్తవ, గిరిజన ఆదివాసి బిడ్డలు సమిదలవుతున్నారని పేర్కొన్నారు. మణిపూర్లో మరణహోమం జరుగుతున్న ప్రధాని మోడీ పెదవి ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. గిరిజన ఆడ బిడ్డలను వివస్త్రలను చేసి, ఊరేగించి, సామూహిక అత్యాచారాలు చేసినా గిరిజనుల ముద్దుబిడ్డ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము స్పందించలేదన్నారు. మణిపూర్ లోని బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ని వెంటనే రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సి జిలాని భాష కాంగ్రెస్ నాయకులు సైమన్ భాస్కర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే రాచమల్లు

## వైసిపి కార్యకర్త కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం

ప్రొద్దుటూరు,జూలై 27 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లె గ్రామానికి చెందిన వైసిపి క్రియాశీలక కార్యకర్త బండి ప్రభాకర్ రెడ్డి (బాబు) గుండెపోటుతో అకాల మరణం చెందిన కారణంగా వారి కుటుంబ సంరక్షణకై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసి వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటా నన్న భరోసాను కల్పిస్తూ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం పర పల్లె గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా బండి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి భార్య బండి పరిమళ పిల్లలకు ధైర్యం నింపారు తాను చేసే ఆర్థిక సహాయం కుటుంబ పోషణకు ఆడపిల్ల పెళ్ళికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన వైసీపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన తాను వెన్నంటి ఉంటానని భరోసా కల్పించారు. కార్యకర్త కుటుంబానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషా రెడ్డి మండలాధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ గ్రామ సర్పంచ్ వెంకట రమ ణారెడ్డి ఎంపీటీసీ మాధవి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయానికి మూల్యాంకనం పూర్తి కావాలి

## వైవియూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ, జూలై 27 ప్రభాతవార్త :

నిర్ణీత సమయానికి డిగ్రీ మూల్యాంకనం పూర్తి చేసేలా చూడాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న డిగ్రీ సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని వైస్ ఛాన్సలర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. సమాధాన పత్రాలను, హాజరును పరిశీలించారు. మూల్యాంకన విధుల్లో ఉన్న అధ్యాపకుల సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రతిభావంతుడైన ఏ విద్యార్థికి నష్టం జరగకూడదని స్పష్టం చేశారు. మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్ల గురించి వై వియు పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య ఈశ్వర్ రెడ్డి వివరించారు. ఇందులో సహాయ పరీక్ష నిర్వహణ అధికారులు డా.ఆది నారాయణరెడ్డి డా. సుమిత్ర పాల్గొన్నారు.

# రాయలసీమకు ద్రోహం చేస్తున్న సీఎం జగన్

వేంపల్లె, జూలై 27, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రగతి నిరోధకుడు, రాయలసీమ ద్రోహిగా తయారు కావడం శోచనీయమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అబ్బడు బావి తవ్విస్తే కొడుకు పూడ్చివేసినట్లుంది జగన్ వాలకం అని ఆయన ఎద్దేవా చేశారు. రాయలసీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ హయాంలో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను ఒప్పించి 50శాతం కేంద్ర నిధులు, 50 రాష్ట్ర నిధులతో రూ. 2706 కోట్ల అంచనాతో 268కి.మీల పొడవు గల కడప-రాయచోటి-మదనపల్లె-బెంగుళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైలుమార్గాన్ని మంజూరు చేయించారన్నారు. రాయలసీమ రైతులు, కార్మికులు, వ్యాపారులు, రోగులు బెంగళూరుకు వెళ్లేందుకు, వచ్చేందుకు ఈ మార్గం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అయితే కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.30కిలోమీటర్ల లైను పూర్తయిందన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా మ్యాచింగ్ నిధులు విడుదల చేయకపోవడంతో రైల్వేశాఖ పనులు నిలుపుదల చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయగా నకిలీ కాంగ్రెస్ రద్దు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కడప-రాయచోటి-మదనపల్లె-బెంగళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైలు మార్గాన్ని మళ్లీ మంజూరు చేయించి త్వరితగతిన పూర్తి చేస్తామని తులసిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామక్రిష్ణ, బాబు, వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, సత్తార్, బద్రి, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మోడి ధ్యేయం

## బాజాపా కన్వీనర్ శివ గంగిరెడ్డి

రాయచోటి, జూలై 27

ప్రభాతవార్త :



అన్నదాతల సంక్షేమమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యమని రాయచోటి నియోజకవర్గం భాజపా కన్వీనర్ అరమాటి శివగంగి రెడ్డి అన్నారు అన్నమయ్య జిల్లా రాయచోటి లో అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో ప్రధాన మంత్రి మోడీ రాజస్థాన్ లో సీకర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో ఆయన ప్రసంగాన్ని వర్చువల్ విధానంలో రాయచోటి భాజపా శ్రేణులు, శివగంగ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా శివ గంగిరెడ్డి మాట్లాడుతూ విత్తనాల నుంచి మార్కెటింగ్ వరకు తొమ్మిదేళ్ళ పాలనలో రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు చేపట్టిందన్నారు. యూరియా ధరలు భారం రైతులపై పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. మనదేశంలో యూరియా సంజీవ రూ. 260లు. పక్క దేశాలలో 2000 పైమాటే ధరలు పలుకుతున్నాయన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ వికాసం సాధ్యమని నగరాలలో లభించే ప్రతి సౌకర్యాన్ని పల్లెలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపాశ్రేణులు పాల్గొన్నారు.

# జిల్లా గిరిజన సహాయ కార్యదర్శి అశోక్‌మృతి

రామాపురం, జూలై 27

ప్రభాతవార్త :



అశోక్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న రమేష్‌కుమార్ రెడ్డి

మండలంలోని కుమ్మరపల్లి పంచాయతీ మిద్దికాడపల్లికి చెందిన పి అశోక్( 44) అనారోగ్యంతో తన స్వగృహంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. అశోక్ ఏపీ గిరిజన జిల్లా సహాయ కార్యదర్శిగా. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పనిచేశారు. అనారోగ్యంతో మృతి చెందిన వార్త వినగానే గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాల వారు ప్రజాప్రతితులు హాజరయ్యారు. పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సమస్యలను పరిష్కరించారు. ఈయన మరణ వార్త వినగానే వెంటనే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈయనకు భార్య పిల్లలు ఉన్నారు. ఈయన జీవితాంతం ప్రజాసేవలోనే కొనసాగారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి రంగారెడ్డి శ్రీనివాసులు పలువురు నాయకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ఈ- క్రాప్ నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారిణి రత్నమ్మ

గుర్రంకొండ, జూలై 27,

ప్రభాతవార్త



ప్రతి రైతూ పంట విత్తంగానే ఇక్రాప్‌ను నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి రత్నమ్మ అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని విఆర్‌ఒలు, ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంట నమోదులో పంట వేసింది మాత్రమే నమోదు చేయాలి. ఎడిట్ ఆప్షన్ వుండదు కాబట్టి ఏ సర్వే నెంబర్‌లో అయితే పంట వేశారే ఆ నెంబర్‌ను మాత్రమే నమోదు చేయాలి. పంట వేసినది చూసి ఇక్రాప్ నమోదు చేయాలి. విత్తిన తేది, విత్తిన రకము, నీటి పారుదలతోపాటు కరెక్ట్‌గా వుందోలేదో సరిచూడాలి. అదే విధంగా వేసిన ప్రతి పంటనూ ఆర్‌బికె సిబ్బంది, విఆర్‌ఒ కలిసి ఇక్రాప్ నమోదులో పాల్గొనాలి.కౌలుక్రింద సాగు చేసేవారు సిసికార్డును ఈ నెల చివరిలోగా చేసుకోవాలి. భౌతికంగా అక్‌నాలడ్జ్‌మెంట్ ఇ పంట నమోదు అయిన తరువాత ప్రతిరైతుకూ అందజేయాలి. తహశీల్దార్ ఖజాబి, విఆర్‌ఒలు, ఎఇఒలు, ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

రాయచోటి, జూలై 27 ప్రభాతవార్త :



భారతదేశం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ప్రపంచానికి ఆయన అందించిన స్ఫూర్తి అపూర్వమని అన్నమ య్యా జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ కొనియాడారు అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా గురువారం రాయచోటి పట్టణం జాతీయ రహదారిలోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి బేపారి మహమ్మద్ ఖాన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# భగత్ సింగ్ కాలనీలో అన్నదానం

ప్రొద్దుటూరు అర్బన్,జూలై 27

ప్రభాతవార్త :



టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత అన్న క్యాంటీన్ ఉచిత మొబైల్ వాహనం ద్వారా గోపవరం గ్రామ పంచాయతీలోని భగత్ సింగ్ కాలనీలోని పెద్దమ్మ చెట్టు వద్ద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వి.ఎస్ ముక్తియార్ గోపవరం మాజీ సర్పంచ్ అల్లా బకాస్, మాజీ వార్డు మెంబర్ డాక్టర్ గౌస్ముద్దీన్ మరియు టిడిపి కార్యకర్తలు ఈ అన్నదాన కార్యక్రమం పాల్గొని ప్రజలకు అన్నం వడ్డించారు.

# కొద్దిపాటి వర్షానికే జగనన్న కాలనీ రహదారిలో ఇక్కట్లు

సిద్దవటం, జూలై 27, ప్రభాతవార్త:

మండలంలోని మాధవరం-1 జగనన్న కాలనీకి వెళ్లాలంటే రైల్వే వంతెన కింద రహదారి కొద్దిపాటి వర్షానికి చెరువును తలపిస్తోందని జగనన్న కాలనీ వాసులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు సంబంధిత అధికారు లకు తెలిపినా సమస్య పరిష్కారం కాలేదని అలాంటప్పుడు జగనన్న కాలనీ ఎందుకు ఇచ్చారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రమదారి సమస్యను పరిష్కరించాలని జగనన్న కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

# వైఎస్సార్ సంపూర్ణపోషణపై అవగాహన

పెద్దమండ్యం జూలై 27

ప్రభాతవార్త



ప్రభుత్వం గర్భవతులకు, పిల్లలకు, తల్లులకు సంపూర్ణపోషణను అందించాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ సంపూర్ణపోషణ యాప్‌ను వినియోగించుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కళావతి, నౌసియాబేగం, నాగలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని అంగన్‌వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లె సిడిపివో నాగవేణి ఆదేశాల మేరకు వారు మాట్లా డుతూ సెంటర్లలో పిల్లలకు,గర్భవతులకు,బాలింతలకు ప్రతినెలా పౌష్టికాహారం గ్రుడ్లు, చక్కీ, పాలు, ఆకుకూరలు, నూనే, బ్యాళ్ళు తదితర వస్తువులు బ్యాగు రూపంలో అందించాలని కోరారు. దీనికి టిహెచ్‌ఆర్ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను డౌన్ లోడు చేసుకుని ప్రతినెల క్రమం తప్పకుండా అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# జయహో బిసి కార్యక్రమంలో పాల్గోన్న ప్రవీణ్

ప్రొద్దుటూరు,జూలై 27

ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలు క్యాంపు సైట్ లో నిర్వహిస్తున్న జయహో బిసి కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు గురువారం పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన ఒంగోలు నారా లోకేష్ క్యాంప్ సైట్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితంపై హర్షం

ఖాజీపేట, జూలై 27 ప్రభాతవార్త :



ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఖాజీపేట మండలం పుత్త ట్రేడర్స్ షాప్ వద్ద కోరమండల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షించేందుకు ప్రత్యేకంగా షామియానాలు వేసి టీవీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు మండలంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి దేశంలో 1.25కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 14 వవిడత నిధులను రైతుల బ్యాంకుల ఖాతాలో నేరుగా వేశారు. సల్ఫర్ కోటేడ్ యూరియాను కూడా ప్రధానమంత్రి ఆవిష్కరించారు. యూరియాబస్తా రేటు 1330 ఉండగా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 1063 పోగా రైతు ధర కేవలం 266 రూపాయలు డి .ఏ .పి బస్తా రేటు 3770 ఉండగా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ ధర 2421 పోగా రైతుకు 1350 రూపాయలకే అందిస్తున్నామని ప్రధాని మోడీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు టీవీ ద్వారా తిలకించి మోడీ పరిపాలన పట్ల ఆయన అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, కార్యవర్గ సభ్యులు హరి భాస్కర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నరహరి, పుత్తా ట్రేడర్స్ రమణారెడ్డి, లక్ష్మీ గణేష్ ట్రేడర్స్ జి రమణారెడ్డి, సచిన్ (కోరమండల్) ప్రమోద్ (కోరమండల్) తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు లక్ష విరాళం ఇచ్చిన విజయ సాగర్ రెడ్డి

వీరబల్లి, జూలై 27 ప్రభాతవార్త :



రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్‌రెడ్డి) గురువారం మండలంలోని 68 అంగన్వాడి సెంటర్లకు చార్ట్స్ మరియు మ్యాట్స్ కోసం రూ.1లక్ష ను విరాళంగా ఇచ్చారు. ఈ డబ్బుతో వీరబల్లి మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో పిల్లల అభ్యసన అభివృద్ధి కోసం చిత్రాలతో కూడిన చార్టులు ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ కు ఐదు చొప్పున మరియు ప్రతి అంగన్వాడి సెంటర్ కు ఒక మ్యాట్ చొప్పున మొత్తం 350 పిక్చర్ చాట్స్ వాటితో పాటుగా 68 సెంటర్లకు గాను 68 మ్యాట్స్ కోసం మండల శిశు సంక్షేమ శాఖకు లక్ష రూపాయల నగదు విరాళాన్ని పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి కి అందజేశారు. దీంతో మండలంలోని అంగన్వాడీ వర్కర్స్ మరియు ఆయాలు సంతోషం వ్యక్తం చేశారు.

# వీరబల్లి, ఎంఈవో-1గా రామకృష్ణుడు

వీరబల్లి, జూలై 27 ప్రభాతవార్త :



మండలంలోని మండల విద్యాశాఖ అధికారి 1 గా రామాపురం విద్యా శాఖాధికారిగా పని చేస్తున్న రామకృష్ణుడును యాఫ్.ఏ.సిగా ఉన్నత అధికారులు వీరబల్లి మండల విద్యాశాఖ అధికారి -1గా నియమించినట్లు తెలిపారు. ఆయన గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత అధికారులు తనపై నమ్మకంతో ఇంచార్జ్ ఎం.ఈ.ఓ 1 గా నియమించి ఇక్కడికి పంపినట్లు చెప్పారు తన పదవీ బాధ్యతలు న్యాయబద్ధంగా విధి నిర్వహణలో ఎటువంటి తప్పులు జరగకుండా విద్యా వ్యవస్థను మంచి మార్గంలో నడిపిస్తానన్నారు అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు ఆయనను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# పంటలు ఈక్రాప్ బుకింగ్ చేయాలి

కొండాపురం, జూలై 27, ప్రభాతవార్త



రైతులు సాగుచేసిన ప్రతి పంట తప్పనిసరిగా సర్వే నంబరు వారిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య అన్నారు. కొండాపురం తహసీల్దారు కార్యాలయ ఆవరణలో గురువారం అన్ని ఆర్బీకేల ఇన్‌ఛార్జిలు, సర్వేయర్లు, వీఆర్వోలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్‌పుట్‌సబ్సిడీ, సున్నావడ్డీ పథకం, ఇతరత్రా రావాలంటే తప్పనిసరిగా ఈక్రాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎ.వి.రామాంజులరెడ్డి, ఏఎస్‌వో మహేంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ సమృద్ధి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల రూరల్, జూలై 27, ప్రభాతవార్త :

కిసాన్ సమృద్ధి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు తేరా మహేశ్వరరెడ్డి అన్నారు. రాజస్థాన్‌లోని శిఖర్ ప్రాంతంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా దేశానికి వెన్నెముక అయిన రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని కిసాన్ సమృద్ధి కేంద్రా లను ఏర్పాటు చేశారన్నారు. ఇందులో రైతులకు కావల్సిన నాణ్యమైన పనిము ట్లు, యూరియా, నానో యూరియా, తదితర ఎరువుల నుంచి భూమిని కాపా డడంలో భాగంగా ప్రత్యేకంగా ద్రవరూపంలో తయారు చేయబడిన యూరియా, తదితర వనరులు ఇక్కడ లభ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల భాజపా అసెంబ్లీ కన్వీనరు చంద్ర మోహన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర సాం స్కృతిక శాఖ కన్వీనరు భానుప్రకాష్, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, విష్ణు, ఉపేంద్రనాయుడు, గంగా శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొ

**పాసుపోర్టు పోయినది**

హసనాపురం షాహీన భర్త : హసనాపురం వసీమ్, డొ.నెం. 8/7, పెద్దూరు కస్బా, గాలివీడు, పోస్టు & మండలం, అన్నమయ్య జిల్లా, ఆం ధ్రప్రదేశ్ : 516267, అను నాకు సంబంధించిన పాస్‌పోర్టు నెంబర్: R7219552 పాస్‌పోర్టు గాలివీడు బస్టాండ్ నందు బస్సు కోసం వేచి యుండగా పోయినది. కావున దొరికిన వారు క్రింది సెల్ నెంబరుకు తెలియజేయాలని కోరుతున్నాను.
సెల్ నెంబర్ : 9391356248.

## పిల్లల్లో రక్తహీనత నివారణే విఫ్స్ ప్రోగ్రాం ముఖ్య ధ్యేయం

– డీపీఎంవో డా.లోకవర్ధన్



కలికిరి, జులై 27, ప్రభాతవార్త:

పిల్లలు, విద్యార్థుల్లో రక్తహీనత నివారించేందుకే ప్రభుత్వం విఫ్స్ ప్రోగ్రాం అమలు చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణాధికారి డా.లోవర్ధన్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న విఫ్స్ ప్రోగ్రాంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లోకవర్ధన్ మాట్లాడుతూ ప్రతి గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అయిన తరువాత ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు విద్యార్థులతో మింగించడం జరుగుతుందన్నారు. దీని వలన పిల్లలు, విద్యార్థులు అనీమియాకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కిశోర బాలికల నెలసరి ఉంటే ఇందులో హిమోగ్లోబిన్ కనీసం 13 గ్రాములుంటే ఐరన్ మాత్రలతో పాటు ఐరన్ సమృద్ధిగా ఉండే ఆకు కూరలు, పండ్లు, కర్జూరం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలకు విశేష స్పందన



కలికిరి, జులై 27, ప్రభాతవార్త:

మండలంలోని మొరంకిందపల్లె పంచాయతీ, మర్రికుంట పల్లె పంచాయతీల్లో గురువారం మేడికుర్తి వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన 104 వైద్య సేవలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రోగులు రావడంతో వారికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం దదీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి రోగులకు చికిత్సలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రమాదేవి, డేటా ఆపరేటర్ ఆశా పైలెట్ సయ్యద్ బాషా, ఆశా కార్యకర్తలు సుమలత, ఖాదర్‌బీ, మంజుల పాల్గొన్నారు.

## గిరిజన హక్కులకై ఐక్యమిద్దాం

గిరిజనసమాఖ్య రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా గిరిజన పొలికేక

పీలేరు, జూలై 27 ప్రభాతవార్తః

నేడు దేశంలో, రా ష్ట్రంలో జరుగుతున్నటువంటి గిరిజన, దళిత, బహుజన మైనారిటీ వర్గాలపైన రోజురోజుకు దాడులు పెరిగిపోతూ ఉన్నాయి. ప్రశ్నించే అధికారంలో ప్రతిపక్షంలో పార్టీలు గొంతు ఎత్తి మాట్లాడలేక పోతున్నాయని కావున ఈవర్గాలను కాపాడుకోవడానికి ప్రశ్నించే గొంతుకలుగా తయారుకావాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర మూడవ మహాసభలు అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి పట్టణంలో మూడు రోజులు పాటు జరగబోతున్నాయి. ఈసభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 26 జిల్లాల నుంచి ఆట పాటలతో గిరిజన కళా నత్యాలు దింసా నత్యం, తప్పెట గుళ్ళు, కొమ్ము నత్యం, గుసాడి కోలాటం, డప్పు కళాకారుల డప్పుల మోత , రాయలసీమ గిరిజన ఆడవారిచే గిరిజన తండాల నత్యం చేసేవారు వస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా సత్యనారాయణమూర్తి, ఈశ్వరయ్య, విమలక్క పాల్గొంటారు. రా ష్ట్ర వ్యా ప్తంగా ఉన్నటువంటి 26 జిల్లాల నుంచి సుగాలి, లంబాడీలు, బంజారాలు, చెంచు, యానాది, బుగత, కొండరెడ్డిలు, వాల్మీకి, ఏరుకుల, నక్కల, దులియా, పైకో, పోతియా లాంటి గిరిజన వాసులు వీరికి అండగా దళిత, బహుజన మైనారిటీవారంతా వేలాదిగా తరలివచ్చి ఈమహాసభలను విజయవంతచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతోంది



వాల్మీకిపురం, జూలై 27 ప్రభాతవార్తః

పట్టణంలోని గ్రామసచివాలయ పరిధిలో ప్రధాన సమస్యలైన సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను గుర్తించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బజారు వీధి, ఎల్ఆర్ వీధి, తిరుచుట్ట వీధి తదితరప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానికులు సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే దష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే గ్రామ సచివాలయ పరిధిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతుందని, ఇక్కడ పార్టీలకు అతీతంగా నవరత్నాలతో పాటు సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతుందని ఇక్కడ పార్టీలకు అతీతంగా నవరత్నాలతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి ప్రభుత ్వం అందిస్తుందన్నారు. ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పించన్లు, గహాలు అందని లబ్దిదారులు ఉంటే సంబంధిత వాలంటరీ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, ఎంపీడీఓ షబ్బీర్‌అహ్మద్, ఈఓ ఉదయ్‌కుమార్, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీం, ఉప సర్పంచి కేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు శివానందరెడ్డి, ఆర్ఈబకే ఛైర్మన్ భాస్కర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 8వ వర్ధంతి

పీలేరు, జూలై 27 ప్రభాతవార్తః



పట్టణంలోని వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం 8వ వర్ధంతి సందర్భంగా శ్రీమేధా జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎంతో మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఏపీజే అబ్దుల్ కలామ్ జీవిత చరిత్ర ఎంత స్ఫూర్తిదాయకం ఆయన ఒక సామాన్య ముస్లిం కుటుంబంలో పుట్టి ఒక పేపరు బాయ్ నుంచి జీవితం మొదలు పెట్టి ఒక ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థాయికి వెళ్లారు. ఆయన చేసిన సేవ భారతదేశానికి ఆదర్శం ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవితాన్ని ఆదర్శంగా ప్రతి ఒక్కరు తీసుకుని ఎదగాలని మీరు చదువుతున్న కళాశాలకు మీ తల్లిదండ్రులకు మీ ఊరుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, అస్లాంబాషా, గిరి వర్ధన్‌రెడ్డి, కళాశాల స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో బాహుదా, కురవంకల్లో పూడికతీత

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :

పట్టణంలోని బాహుదా, కురవంకల్లో రూ.10లక్షలతోపూడికతీత పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. గత వారం రోజులుగా జరుగుతున్న పూడికతీత పనులను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో బాహుదా, కురవంకలు శుభ్రంగా ఉండేందుకు పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అంటువ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలుగా పనులు చేస్తున్నామన్నారు. గుత్తేదారులు జేసిబిలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రధాన వంకలుగా ఉండేవి శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అదే విధంగా పట్టణంలో మురుగునీటి కాలువల నిర్మాణ పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతగా ఉండేలా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో చార్జీల తగ్గింపు

డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి



మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :

మదనపల్లె వన్‌డిపో పరిధిలోని హైదరాబాద్-సికింద్రాబాద్ మద్య తిరుగుతున్న ఆర్టీసి బస్సుల్లో ప్రయాణీకుల విన్నపం మేరకు ఆదివారం తప్పా మిగిలిన రోజుల్లో ఆగస్టు నెలాఖరు వరకు చార్జీలు తగ్గించినట్లు డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. సాధారణంగా మదనపల్లె-హైదరాబాద్ బస్సుల్లో ఆదివారం రోజు రూ.1330, మదనపల్లె-సికింద్రాబాద్ రూ.1370, మిగిలిన రోజుల్లో మదనపల్లె-హైదరాబాద్ రూ.1080, మదనపల్లె-సికింద్రాబాద్ రూ.1120ల చొప్పున చార్జీలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పర్‌బెర్తుల్లో కూడా ఆదివారం మినహా మిగిలిన రోజులు తగ్గించినట్లు తెలిపారు. ప్రయాణీకులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వన్‌డిపో సంస్థను ప్రయాణీకులు ఆదరించి డిపో ఆదాయానికి సహకరించాలన్నారు.

## మణిపూర్ ఘటనపై మహిళలు నిరసన



మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :

మణిపూర్‌లో జరుగుతున్న అకృత్యాలకు నిరసిస్తూ సిఐటియు, ఐద్వా, వ్యవసాయ కార్మికసంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపిలో అధికారంలోకి ఉంటే మున్నముందు మణిపూర్ లాంటి ఘటనలు ఇంకా ఎన్నో చూడాల్సి వస్తుందన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలను బిజెపి ప్రభుత్వం నివారించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వమే మైనార్టీ తెగమీద ఉద్దేశపూర్వక లక్ష్యంతో పనిచేస్తున్నట్లు కనిపిస్తొందన్నారు. ఓట్లు కోసం మైనార్టీలను లక్ష్యంగా వాడుకొని వదిలేసిందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి భాగ్యమ్మ మాట్లాడుతూ మానవ సమాజం సిగ్గుపడేలా మణిపూర్‌లో దారుణాలు చోటు చేసుకొంటున్నాయన్నారు. మహిళలుపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. సిఐటియుజిల్లా కార్యదర్శి రాజేశ్వరీ మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్‌లో మరణ కాంధ జరుగుతున్నా ప్రధాని మౌనంగా ఉండడం అంతర్యమేమిటి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు మధురవాణి, సిఐటియు నాయకులు సురేంద్ర, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంటును సందర్శించిన విద్యార్థులు

కురబలకోట, జులై 27 ప్రభాతవార్త :



మిట్స్ కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం బిటెక్ విద్యార్థులు గురువారం ఇండస్ట్రీ విజిట్ నిర్వహించారు. ఇందులో భాగంగా కోసువారిపల్లె వద్ద ఉన్న సోలార్ పవర్‌ప్లాంట్లును విద్యార్థులు, అధ్యాపకులు సందర్శించారు. సోలార్ పవర్‌ప్లాంటును ఏ విధంగా నిర్మించారు. పవర్ విద్యుత్ ఏ విధంగాతయారు అవుతుందన్న విషయలపై అక్కడి సిబ్బంది విద్యార్థులకు తెలిపారు. ఏపి ప్రభుత్వం 70 ఎకరాల్ల మెగా సోలార్ పవర్‌ప్లాంటును ఏర్పాటు చేసిందని 100మెగావాట్ల సౌర విద్యుత్ టిటిడి ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అక్కడ సోలార్ ట్రింగ్అండ్ ఇన్వర్టర్ భాగం 11కేవి సబ్‌స్టేషన్, కంట్రోల్‌రూములను విద్యార్థులు సందర్శించారు. మెకానికల్ విభాగాదిపతి డాక్టర్ లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు విద్యాసామాగ్రి వితరణ

మదనపల్లెక్రైం, జులై 27 ప్రభాతవార్త :



మదనపల్లె జడ్పిహైస్కూల్ బృందం సభ్యులు, వెలుగు పాఠశాల సిబ్బంది గురువారం రూరల్ మండలం కొత్త ఇండ్లులోని ప్రభుత్వ పాఠశాలకు విద్యాసామాగ్రిని వితరణచేశారు. ఈ స్కూల్‌కు స్కానర్, జిరాక్స్ మిషన్, లాప్‌టాప్‌లను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మెన్ రెష్మా, హెచ్ఎం అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి

కురబలకోట, జులై 27 ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాలు, పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని అంగళ్ళు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న గోరుముద్ద, ఆసరా, జగనన్న చేదోడు, వైఎస్ఆర్ విడోపించన్లు, డ్వాక్రా రుణమాఫీ, జగనన్న గృహసంకల్పం వంటి పథకాలను అమలు చేసి వారికి ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేయడం జరగుతోందన్నారు. మహిళలు అందరూ జగనన్న వెంటే ఉన్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో పలు అభివృద్ధిపథకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## ఫుట్‌బాల్ జట్లు ఎంపిక



మదనపల్లెక్రైం, జులై 27 ప్రభాతవార్త :

మదనపల్లె మిషన్‌కాంపౌండ్ మైదానంలో గురువారం సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ బాలుర, బాలికల జట్లకు ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ ఎల్జి గిరిరావుకు స్మరిస్తూ మౌనం పాటించారు. అనంతరం హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి పిల్లలకు క్రీడలపట్ల ఆసక్తి పెరిగేలా మిమిక్రితో ఉత్సాహాన్ని నింపారు. ప్రతిభ కనపరచిన ఫుట్‌బాల్ జట్లకు విద్యార్థులను ఎంపిక చేశారు. జిల్లా నుంచి 120మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు మురళీదర్, జాన్ కమలేష్, నరేష్‌బాబు, భద్రయ్య, చెన్నకేశ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

మదనపల్లెక్రైం, జులై 27 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం వలసపల్లె వద్ద ఉన్న నవోదయ విద్యాలయంలో గురువారం రీజనల్‌స్థాయి అథ్లటిక్ పోటీలకు క్రీడాజ్యోతి వెలిగించి ఆర్డీఓ మురళి ప్రారంభించారు. ఈ పోటీలకు తెలంగాణ, ఆంధ్రా, పాండిచ్చేరిలకు చెందిన 200మంది విద్యార్థులు పోటీపడ్డారు. అథ్లెటిక్ పోటీల నిర్వహణకు అనుగుణంగా విద్యాలయ ప్రాంగణంలో ట్రాక్‌ను వ్యాయమ ఉపాధ్యాయ బృందం సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కిసాన్ నిధి

రామసముద్రం, జులై 27 ప్రభాతవార్త :



పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం రైతు సంక్షమానికి పెద్ద బరోసా అని మండల బిజెపి నాయకులు అన్నారు. ఈ పథకాన్ని 2019లో ప్రారంభించి ప్రతి ఏడాది మూడు విడతలుగా రైతుకు అందజేస్తొందని తెలిపారు. 14వ విడత కిసాన్ నిధులు గురువారం విడుదల చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మందులు, ఎరవులు దుకాణాలను సందర్వించి రాబోయే రోజుల్లో దేశంలోని అన్ని రిటైల్ ఎరువుల దుకాణాలను దశలవారీగా పిఎం కిషన్ సంవృద్ది కేంద్రాలుగా మార్చి వీటి ద్వారా రైతులకు వ్యవసాయ ముడి పదార్థాలు భూసార పరీక్షలు చేసే విధంగా కేంద్రం ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



కురబలకోట, జులై 27 ప్రభాతవార్త :

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని గ్రామ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఎంపిపి దస్తగిరిసాబ్ సూచించారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్చా సర్వేక్షన్ గ్రామీన్ కార్యక్రమంలో అన్ని పంచాయితీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాల్సిన పనులను గురించి తెలిపారు. హౌసింగ్ లబ్దిదారులకు జగనన్న కాలనీల్లో ఇంకుడుగుంతలునిర్మించుకోవడానికి రూ.6వేలు ఉపాధిహామీ ద్వారా మంజూరు చేస్తారని వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. పిఎంవై అవార్డు కోసం ఆగస్టు 1నుంచి డిసెంబర్ 1వరకు ఇండ్లు పూర్తిచేసిన వారి పోటోలు, వీడియోలు యాప్‌లో అప్‌లోడుచేయాల్సిందిగా హౌసింగ్ ఏఈలకు సూచించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లపై పంచాయితీ కార్యదర్శులు పూర్తి పరిరక్షణ నిబంధనలకు లోబడి అభివృద్ధి కార్యక్రమంచేపట్టాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, హౌసింగ్ ఏఈ వెంటకరెడ్డి, ఈఓఆర్‌డి అబ్దుల్ షుకూర్, ఏపిఎం నీరజ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ప్రధాని మోడీ

వేంపల్లె, జూలై 27, ప్రభాతవార్త ః



రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశ వ్యాప్తంగా 1.25లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేయడం సంతోషకరమని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గాలిహరిప్రసాద్ అన్నారు. గురువారం వేంపల్లెలోని మన గ్రోమోర్ కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 4688 ఎరువుల దుకాణాలను, కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మార్చి రైతులకు సేవలు అందించేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. మోదీ ప్రభుత్వంలో కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.6వేలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ అవుతున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, సుష్మా, సునీల్‌కుమార్, చరణ్, గంగయ్య, నిర్వాహకుడు క్రిష్ణ, రైతులు పాల్గొన్నారు.

## డీజీపీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం బాధాకరం

– టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త:



జిల్లాలో వైసీపీ నాయకులు చేస్తున్న భూ దందాలు, ఖనిజ, ఇసుక దోపిడీ, మట్టి మాఫియా అరాచకాలపై ప్రధాన ప్రతిపక్ష పార్టీగా డీజీపీకి వివరించేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం బాధాకరమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పోలీసు అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ4 సంవత్సరాల పాలనలో ఎన్నో అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలు, భూ దోపిడీ, హత్యలు చోటు చేసుకున్నాయన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ కొంత మంది పోలీసు అధికారులు భూ పంచాయతీల్లో భాగస్వాములు కావడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఏమి చెబితే అదే పోలీసులు ఆచరిస్తున్నారని విమర్శించారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

బద్వేలు, జూలై 27 ప్రభాతవార్త :



కాశినాయన మండల కేంద్రమైన నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అడపా కొండిశెట్టిని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు అల్లూరి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి మానుగుంట రవి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గోపవరం మండలం నుండి పదోన్నతిపై నరసాపురం ఉన్నత పాఠశాలకు వెళ్ళిన ఉపాధ్యాయులైన ప్రభలవీటి వెంకట రమణయ్య, కుమార స్వామి, అనిలాబాయ్‌లను కూడా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి ఎంతో అంకితభావంతో తన వృత్తిని కొనసాగించేవారని, ఎక్కడ విధులు నిర్వహించినా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన సేవలు ప్రస్తుత పాఠశాలకు ఎంతో అవసరమని, పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధిచేసి రాబోవు 10వ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి మాట్లాడుతూ పాఠశాల యందు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా బోధిస్తున్నారని, నరసాపురం ఉన్నత పాఠశాలలో రాబోవు 10వ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేస్తానని, దీనికి ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరం పాఠశాల అభివృద్ధికి మన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శివ ప్రసాద్ రెడ్డి, బాల ఓబులయ్య, రమణయ్య, వెంకట సుబ్బయ్య, రమేష్, రాధారాణి, బాలరాజు, సుధీర్ తదితర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– సర్పంచ్ రెడ్డిరామ్

కలికిరి, జులై 27, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మర్రికుంటపల్లి సర్పంచ్ ఎ.రెడ్డిరాం గ్రామస్థులకు సూచించారు. గురువారం జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో మర్రికుంటపల్లె పంచాయతీలోని పాత హరిజనవాడలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాలువలు, మంచినీటి ట్యాంక్‌లు శుభ్రం చేయించి క్లోరినేషన్ చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు అంటురోగాల భారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

దువ్వూరు, జులై 27, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదలైనట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం ప్రధాని మోదీ ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాలకు విడుదల చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు మన గ్రోమోర్ కేంద్రం నందు ప్రధాన మంత్రి సందేశాన్ని వినిపించారు. అలాగే గురువారం ప్రధానమంత్రి రైతులకు సంబంధించి 3 ముఖ్యమైన అంశాలు అమలు చేశారని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సంమృద్ధి కేంద్రాలను దేశానికి అంకితం చేశారని అలాగే యూరియా, సల్ఫర్ గోల్డ్ ఎరువులను ఆవిష్కరించారని తెలిపారు. 14వ విడత కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల చేశారని ఈ మూడింటితో పాటు వివిధ కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. రైతులు కిసాన్ సమృద్ధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం

పులివెందుల రూరల్, జూలై 27, ప్రభాతవార్త ః



మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం సేవలు చిరస్మరణీయం అని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను గురువారం పులివెందులలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర భంగా అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్షిపణి రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తించి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఆయనను పిలుస్తారని వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైకాపా నాయకులు, మైనార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణిపూర్ బాధితులకు మద్దతుగా నిరసన

పోరుమామిళ్ళ రూరల్, జులై 27ప్రభాతవార్త:



పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మణిపుర్‌లో జరుగుతున్న దమన కాండకు వ్యతిరేకంగా, బాధితులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుద్దిస్ట ఆఫ్ ఇండియా జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఇళ్ల రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వాలు శాంతియుత పరిస్థితులు కల్పించారు. కాని గిరిజన తెగలకు మణిపుర్‌లో జరుగుతున్న దురాగతాలపై నోరు విప్పక పోవడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి నివారణ చర్యలను తీసుకోకుండా బాధితులు ఎతో కష్టనష్టాలకు గురి అవుతున్నా మౌనం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్టు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇళ్ల రాజమ్మ, స్వర్ణ రాజమ్మ, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయ్ ఖాసింఖాన్, షేక్ నాగూర్ వలి, డప్పు కళాకారుల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి. రామలక్ష్మయ్య పాల్గొన్నారు.

## నేడు గంగమ్మ జాతరకు అరుణాచల రుద్రాక్ష స్వామి రాక

లక్కిరెడ్డిపల్లె, జులై 27, ప్రభాతవార్త:



తమిళనాడు అరుణాచలంలో యమలింగం సమీపాన పంచలింగేశ్వర స్వామి పీఠాధిపతి అరుణాచల రుద్రాక్ష స్వామి వేడుక శుక్రవారం అనంతపురం గంగమ్మ జాతరకు ఇచ్చేస్తున్నట్లు గంగమ్మ అర్చకులు సెల్లు సురేంద్ర యాదవ్ చెప్పారు. పూజల అనంతరం భక్తులకు అరుణాచల స్వామి విశేషాలు ఆద్యాత్మిక చింతన హిందూ దర్మ ప్రచార భాగం భక్తులకు వివరించి హాజరైన ప్రతి భక్తుడికి అరుణాచల స్వామి చిత్రపటం రుద్రాక్ష అందజేస్తారని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రవచనాలు ఆలపించాలని తెలిపారు.

# ఈవోపీఆర్డీ నియామకం



దువ్వూరు, జులై 27, ప్రభాతవార్త:

మండలంలోని 23 పంచాయతీలకు గాను పంచాయతీరాజ్ విస్తరణాధికారి (ఈఓపీఆర్డీ)ని ప్రభుత్వం గురువారం నియమించింది. చిత్తూరు జిల్లా పలమనేరులో పనిచేస్తున్న జి.శివప్రసాద్‌ను దువ్వూరు ఈవోపీఆర్డీగా నియమించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఉపేంద్రారెడ్డి పదోన్నతిపై ఎంపీడీవోగా చిత్తూరు జిల్లా కలకడ మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శివప్రసాద్‌ను నియమించగా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో మంచినీటి సమస్య, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎంపీడీవోలు కలిశారు.

# యువనేత రాకేష్‌రెడ్డి ఆత్మీయ పకలరింపు



పీలేరు, జూలై 27 ప్రబాతవార్త:

వైఎస్సార్‌సీపీ యువనేత మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి తయనయుడు జీవి. రాకేష్‌రెడ్డి పీలేరులో ఆత్మీయ పలకరింపు తో ప్రజలతో మాట్లాడారు. పేదలకు అభివద్ది చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని యువ పారిశ్రామిక వేత్త జీవి.రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 8వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివద్ది సంక్షేమం గురించి వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తమ దష్టికి వచ్చినటువంటివి తక్షణమే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారని అన్నారు. పార్టీలకు అతీతంగ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందుతున్నాయని, మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచి హబీబ్‌బాషా, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి నాయకులు స్టాంపుల నరసింహారెడ్డి మల్లికార్జునరెడ్డి, బాలం నరేంద్రరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులు హక్కులపై అవగాహన పొందాలి

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, జులై 27 ప్రభాతవార్త :



దివ్యాంగులు వారికి ఉన్న హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. గురువారం పట్టణంలోని అక్షయ ఫ్యామిలి రెస్టారెంట్ గార్డెన్ నందు వెలుగు ప్రత్యేక పాఠశాల సౌజన్యంతో భారత ప్రభుత్వ మంత్రిత్వశాఖ, సిడపా వారి సహకారంతో జిల్లా వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమశాఖ వారి సహకారంతో అవైరనెస్ జనరేషన్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిఈపిడబ్ల్యుడి సెక్షన్ ఆధికారి శివశంకర్ న్యూఢిల్లి, మదనపల్లె ఆర్డీఓలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు హక్కుల, సవరించిన హక్కుల గురించి వివరించారు. చట్టాలు, హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. అనంతరం పేపర్ ప్రజెంటేషన్ ద్వారా పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ క్రిష్ణకిషోర్, మండలంలోని జిల్లా కోఆర్డినేటర్లు, వైద్యులు, వివిధశాఖల అధికారులు, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బులు జమ



కమలాపురం, జులై 27, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలోని నాగార్జున ఎరువుల దుకాణం నందు గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా 14వ విడత పీఎం కిసాన్ డబ్బులు జమ చేసే కార్యక్రమం వెబ్ కాస్టింగ్ ద్వారా రైతులకు మరియు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం మన దేశ ప్రధాని దేశ వ్యాప్తంగా 1.25లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం ఇచ్చారు. బీజేపీ కడప పార్లమెంటు ఇన్‌ఛార్జి బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశానికి రైతే వెన్నముకగా భావించి రూ.6వేలు మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ రాష్ట్ర అడ్వైజరీ ఛైర్మన్ ప్రసాద్‌రెడ్డి, కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి, మండల వ్యవసాయాధికారి సరస్వతి, కడప జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, బీజేపీ కమలాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి రాంప్రసాద్‌రెడ్డి, బీజేపీ నాయకులు విజయభాస్కర్, రైతులు మరియు కమలాపురం వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువుల దుకాణాల డీలర్లు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ధృవపత్రాలు ప్రధానోత్సవం

పోరుమామిళ్ళ, జూలై 27 ప్రభాతవార్త :




పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ విద్యలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధృవపత్రాల ప్రధానోత్సవం వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ విద్యలో భాగంగా మొదటి విడతలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంత పట్టభద్రులు స్కిల్ హబ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీని వలన చాలా ప్రయోజనాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరావు, శ్రీధర్‌మూర్తి, శివా రెడ్డి, నరసింహారెడ్డి, హరి బాబు, పీరయ్య, సుహాసిని పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

– జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, జులై 27, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పక్కా గృహం మంజూరయ్యేలా చూసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి హౌసింగ్ ఈఈ వెంకట దాస్‌కు సూచించారు. గురువారం మండలంలోని స్థానిక ఎంపీపీ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో జగనన్న కాలనీలతో పాటు లక్కిరెడ్డిపల్లెలోని ఎస్టీ కాలనీలో జరుగుతున్న పనులపై ఆరా తీసి పక్కా గృహాల మంజూరు నిర్మాణాలపై ఆరా తీశారు. జగనన్న నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ చంద్రశేఖర్, ఏఈ జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ ఇన్‌ఛార్జి

పులివెందుల, జూలై 27, ప్రభాతవార్త ః



పులివెందులలోని సుజాత థియేటర్ సమీపంలో కిలో రూ.48కే జిలకరమసూర బియ్యం విక్రయ కేంద్రాన్ని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జిలకరమసూర బియ్యం 26కేజీల సంచి దాదాపు రూ.1650 ఉందన్నారు. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండి మర్చంట్స్ వారితో మాట్లాడి గురువారం పులివెందులలో మసూర బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. త్వలో మరో రెండు కేంద్రాలలో బియ్యం విక్రయాలు జరిగేలా చూస్తామన్నారు. ఒక ఆధార్‌కార్డుకు 10కిలోల చొప్పున బియ్యం ఇస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మాధవక్రిష్ణారెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గోవింద్ మోరే, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

నందలూరు, జులై 27 ప్రభాతవార్త

నందలూరు జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో ఛైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటి, జూనియర్ సివిల్‌జడ్జి కె.లత సెప్టెంబరు 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి నందలూరు కోర్టులో అడ్వకేట్లతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబరు నెల 9వ తేదిన జరిగే లోక్‌అదాలత్‌కు సంబంధించి రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించాలని వారికి తెలియజేశారు. అలాగే ఈ జాతీయ లోక్‌అదాలత్ సంబంధించి ప్రతిరోజు ఫ్రీ లోక్‌అదాలత్ సిటింగ్స్ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.నరసింహులు, ఎవి సుబ్రమణ్యం, ఎన్.మహ్మద్‌అలీ, జి.సుబ్బరామయ్య, హెచ్.ఆనంద్‌కుమార్, అనుదీప్ పాల్గొన్నారు.

# క్రైస్తవ సమస్యలు బిషప్ దృష్టికి

రైల్వేకోడూరు రూరల్, జులై 27 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్ఎఎల్‌సి చర్చి సమస్యల పట్ల బిషప్ ఎస్‌వి సుందర్‌శేఖర్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్నట్లు సంఘ పెద్దలు భాను, భాస్కర్, రత్నం, సాల్మన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పుత్తూరులోని బిషప్ సుం దర్‌శేఖర్‌ను సన్మానించి రైల్వేకోడూరులోని ఫాస్టర్ల పనితీరు సక్రమంగా లేదని సరైన ఫాస్టర్‌ను ఏర్పాటు చేయాలని బిషప్‌కు విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ర, తిప్పన సాల్మన్‌తో పాటు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే అధికారుల ప్రధాన లక్ష్యంగా బావించాలి

– ఎంపిడిఓ హరినారాయణ

గోపవరం,జులై 27 ప్రభాతవార్త;



అభివృద్ధే అధికారుల ప్రధాన లక్ష్యంగా బావించాలని ఎంపిడిఓ హరినారాయణ అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాయపు సభా భవనంలో గురువారం అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అదికారుల మీదనే ఉందన్నారు.ఇంకా ఎవరికైనా పింఛన్ అందకుండా ఉంటే వెంటనే తమతో సంప్రదించాలన్నారు. కార్యదర్శులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలన్నారు.ఈఓపిఆర్‌డి షేక్ హసీనా మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్యం పైన ప్రతి ఒక్కరూ అవగాహనను కలిగి ఉండాలన్నారు.తేలిక పాటి వ్యాదులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు.ప్రధానంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మిగిలిన అదికారులు పలు అంశాలను వివరిచారు.

# సమానపనికి సమాన వేతనం కల్పించాలి

పులివెందుల, జూలై 27, ప్రభాతవార్త ః



సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం నందు జేఏసీ ఛైర్మన్ అశోక్ బాబు, కన్వీనరు జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పులివెందులలో గురువారం నల్ల బ్యాడ్జిలు ధరించి సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 నుండి 2004 వరకు విద్యుత్ సంస్థలో నియమించబడిన ఉద్యోగులకు జీపీఎఫ్, పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తూ ఉద్యోగ విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన జూనియర్ లైన్‌మెన్లు, గ్రేడ్2 అసిస్టెంట్లకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పథకం కింద తక్షణమే ఉద్యోగాలు కల్పించాలన్నారు. పాత విధానంలోనే వేతన సవరణ నిబంధనలు అమలు చేస్తూ సానుకూలమైన వేతనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆగస్టు 10వ తేదీ నుండి వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిసేవనాయక్, బి.గురుమోహన్, ఇంజినీరు అసోసియేషన్ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, డిప్లొమా అసోసియేట్ అధ్యక్షుడు రమేష్, అసిస్టెంట్ ఏవో విజయలక్ష్మి, పులివెందుల డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఇంజినీర్లు, లైన్‌మెన్లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

జమ్మలమడుగు, జులై 27, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదలైనట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ప్రధాని మోదీ ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాలకు విడుదల చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు మన గ్రోమోర్ కేంద్రం నందు ప్రధాన మంత్రి సందేశాన్ని వినిపించారు. అలాగే గురువారం ప్రధానమంత్రి రైతులకు సంబంధించి 3 ముఖ్యమైన అంశాలు అమలు చేశారని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సంమృద్ధి కేంద్రాలను దేశానికి అంకితం చేశారని అలాగే యూరియా, సల్ఫర్ గోల్డ్ ఎరువులను ఆవిష్కరించారని తెలిపారు. 14వ విడత కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల చేశారని ఈ కార్యక్రమంలో ముద్దనూరు మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, ఆర్‌బీకే సిబ్బంది ప్రశాంత్‌కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 12 బస్తాలు బియ్యం స్వాధీనం

దువ్వూరు, జులై 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామం వద్ద గురువారం 12 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. గ్రామ సమీపంలో రోడ్డు పక్కన నిల్వ చేసి ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 600 కేజీలు ఉన్న ఈ బియ్యాన్ని దువ్వూరు రెవెన్యూ సిబ్బందికి అప్పగించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్‌రెడ్డి సేవలు మరువలేనివి

ప్రథమ వర్ధంతిలో నివాళులర్పించిన పలువురు నాయకులు, అధికారులు : పెన్షనర్స్ కార్యాలయానికి రూ.5.16లక్షలు వితరణ





బద్వేలు అర్బన్, జూలై 27 ప్రభాతవార్త :

రిటైర్డ్ ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్‌రెడ్డి సేవలు మరువలేనివని పలువురు నాయకులు, పులివెందుల ఏఎస్పీ వినోద్ కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు తుమ్మలపెంట సురేష్ బాబు, కనమర్లపూటి ప్రసాద్, సముద్రాల రాధాకృష్ణమూర్తి, మానవత అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, విజయా బేకరీ మల్లారెడ్డి, వర్ధిరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు నాయకులు, అధికారులు అన్నారు. గురువారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బోవిళ్ళవారిపల్లె గ్రామంలో నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేసిన వ్యక్తి సానపురెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సానపురెడ్డి మనోహర్ రెడ్డి, డా॥ రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ కార్యాలయానికి రూ.5,16,000/-లు విరాళం:

రిటైర్డ్ ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు సానపురెడ్డి రామగోపాల్ రెడ్డి, సతీమణి సుగుణ, సానపురెడ్డి రాధాకృష్ణా రెడ్డి, సతీమణి అనసూయ కుటుంబ సభ్యుల సహకారంతో ఏపి పెన్షనర్స్ కార్యాలయం అభివృద్ధి కొరకు రూ.5.16 లక్షలు విరాళాన్ని ప్రకటించి వర్ధంతి నాడు రూ.1.16లక్షలు చెక్కును ఎమ్మెల్సీతో పాటు పలువురు నాయకులు చేతుల మీదుగా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి, కత్తి బ్రహ్మయ్య, ఆనందరావు, రామసుబ్బారెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం సానపురెడ్డి రామగోపాల్ రెడ్డి, సానపురెడ్డి రాధాకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ తమ తండ్రి ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, వారి జ్ఞాపకార్థం పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాలయ అభివృద్ధి కొరకు 5 లక్షల 16 వేల రూపాయలు విరాళం ప్రకటించి 1 లక్ష 16 వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. తమ తండ్రి జ్ఞాపకార్థం మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు.

# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

– డీఎంహెచ్‌వో

పెండ్లిమర్రి, జులై 27, ప్రభాతవార్త:



మండలంలోని ఎగువపల్లి, ఇసుకపల్లి ప్రాంతాల్లో గురువారం డీఎంహెచ్‌వో నాగరాజు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలకు ప్రధాన సమస్యలైన రక్తహీనత గురించి, చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించారు. సమస్యలు ఏవైనా ఉంటే ఈ సంజీవని ద్వారా డాక్టర్లను కలిసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలను చైతన్యం చేయాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ రమేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మీరాబాను, సీహెచ్‌ఓ కృష్ణమూర్తి, హెల్త్ అసిస్టెంట్ చంద్రమోహన్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీఎస్‌లు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు గుర్తింపు కార్డుపై ఇంటింటి సర్వే

నందలూరు, జులై 27 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు నందలూరు మండలంలో జులై 21 నుండి ఆగస్టు 21 వరకు ఓటరు గుర్తింపు కార్డుపై పరిశీలన కార్యక్రమం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని అరవపల్లె 3, 4 వార్డుల్లో డిప్యూటి తహశీల్దారు మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో బూత్‌లెవల్ ఆఫీసర్లు కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మొత్తం ఓట్లను ఘనన చేసి అందులో ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిపై మా పైఅధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మరణాలకు సంబంధించిన ఓట్లు, పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన వారివి, ఇక్కడ నుండి వేరే ప్రదేశాలకు వెళ్లిన ఓట్లను గుర్తించడం జరుగుతుందని అన్నారు. అలాగే డబుల్ ఎంట్రీ అయిన ఓట్లను కూడా పరిశీలించడం వంటి కార్యక్రమాలు ఈనెల రోజుల పాటు అన్ని బూత్‌లు ఆ ఏరియాలోని బూత్ లెవల్ ఆఫీసర్లతో కలిసి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి అందించబోయే పథకాల కరపత్రాలు విడుదల

పోరుమామిళ్ళరూరల్, జులై 27ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, బద్వేలు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనాయకుడు రితీష్‌రెడ్డి ఆదేశాల మేరకు మిషన్ రాయలసీమ ద్వారా అందిస్తున్న మ్యానుఫ్యాక్చటోను తెలుగు యువత అధ్యక్షుడు సీతబాలాజీ ఆధ్వర్యంలో గురువారం ప్రతి ఇంటికీ కరపత్రాలను పంచి టిడిపి అందించబోయే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి బిజీ వేముల మహేంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య, పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, టిడిపి నాయకులు చెరుకూరి, సెట్టెం ప్రతాప్, రంతుల్లా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అంగన్వాడీల వినతి

చిన్నమండెం, జులై 27ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం అంగన్వాడీ సమస్యలపై వర్కర్లు, హెల్పర్లు, మిని వర్కర్లు ధర్నా చేసి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నమండెం, సంబేపల్లె మండలాల సెంటర్లకు వంటనే గ్యాస్ స్టవ్‌లను సప్లై చేయాలన్నారు. అలాగే వివిధ సెంటర్లలో వర్కర్లకు, హెల్పర్లకు పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని ఎడల ఆందోళనలను ఉధృతం చేస్తామని తెలిపారు.

# మతాల పేరుతో మారణ హోమం అమానుషం

– వక్తలు అమీర్‌బాబు, షేక్ నజీర్ అహ్మద్

కడప వైద్యవిభాగం, జులై 27, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా మతోన్మాద శక్తుల దుశ్చర్యలను అరికట్టాలని లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అన్ని మతాలను సమానంగా చూడాలని వక్తలు తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్‌లు తెలిపారు. గురువారం వారు ఏపీ పాస్టర్స్ పెడరేషన్ జిల్లా అధ్యఓలు మల్లెల విజయభాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక దేవుని కడప రోడ్డులో ఉన్న రహమతీయ ఫంక్షన్ హాలులో ఏర్పాటు ఏసిన దైవ సేవకుల సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ దేవుడు ఒక్కడే అని వివిధ మతాల వారు వారి ఇష్ట దేవుళ్లను పూజిస్తారని తెలిపారు. ఫెడరేషన్ గరవ అధ్యక్షులు వైఎస్ థామస్‌రెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్, ముస్లిం మతాలకు భంగం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలకు తెర లేపుతోందన్నారు. ప్రజలు మేల్కొనకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. ఈ సదస్సులో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ దేనియల్, హోలీ జీసస్ క్రైస్ట్ కెథడ్రల్ చర్చి బిషప్ రెవ. డా.కె.శ్యామ్యూల్ బాబు, పాస్టరమ్మ రిబక, పాస్టర్ మల్లెం శేఖర్, దేవిడ్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపాలెం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్, జూలై 27 ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీపాళెం గ్రామంలో వెలసి వున్న అత్యంత పురాతన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం వివిధ రకాల ప్రత్యేక పూజలను ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ ఈవో శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరనుగుతుందని ఆలయ ట్రస్ట్‌బోర్డ్ ఛైర్మన్ మెంటా అశోక్, హర్ష బాబు, మెంటా చంద్రయ్య, సి.వెంకట సుబ్బయ్య, యం.సుబ్బరాయుడు, వీరయ్య, గుర్రయ్య, ఎ.ఓబయ్య, గుర్రయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అంగరంగ వైభవంగా స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆలయంలో సంప్రోక్షణ, కుంబాభిషేకం నిర్వహించి 48 రోజులు పూర్తయిన సందర్భంగా స్వామి వారికి అభిషేకం, అనంతరం ప్రత్యేక అలంకారంతో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం 9-30 గంటలకు ప్రత్యేక హోమంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని జరగబోవు స్వామివారి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# అబ్దుల్‌కలాం జీవితం విద్యార్థులకు ఆదర్శం కావాలి

చిట్వేలి, జులై 27 ప్రభాతవార్త



మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శం కావాలని చిట్వేలి ఉన్నత పాఠశాల ఉపప్రధానోపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి విద్యార్థి శ్రమించే గుణం, ఉన్నత స్థాయికి ఎదగాలన్న పట్టుదల, నూతన అన్వేషణ తదితర మంచి లక్షణాలను అబ్దుల్‌కలాం జీవితం నుంచి అనుసరించాలని విద్యార్థులకు ఉప ప్రధానోపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్, ఎన్‌సిసి అధికారి రాజశేఖర్‌లు సూచించారు. ఎన్‌సిసి విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు పి.చంద్రయ్య, బి.దుగ్గరాజు, వెంకటసుబ్బయ్య, సుభాష్‌చంద్రబోస్‌లు వక్తలుగా వ్యవహరించి శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్‌రాజు, ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహరం

టిడిపి సీనియర్ నేత జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జులై 27 ప్రభాతవార్త



మత సామరస్యానికి మొహరం పండుగ ప్రతీక అని తెలుగుదేశంపార్టీ రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నాగులమాను వద్ద జరుగుతున్న మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. కమిటి సభ్యులు జగన్‌మోహన్‌రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, సీనియర్ నేత సి.సంజీవరావులకు ఘనస్వాగతం పలికారు. పీర్లవద్ద వారు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జగన్‌రాజు మాట్లాడుతూ అనాధిగా గ్రామీణ ప్రాంతాల్లో మొహరం వేడుకలను పీర్లపండుగగా భావించి హిందు, ముస్లిం సోదరులు ఐక్యతగా నిర్వహిస్తారన్నారు.కార్యక్రమంలో టిడిపి నేతలు బండారు బాలయ్య, రామ్మోహన్, మహేంద్ర, వెంకటేశ్‌యాదవ్, నాగేంద్ర, తెలుగుయువత పట్టణ కార్యదర్శి సోహైల్, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరి మండెం కరిముల్లా, మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి వాణి తదితరులు పాల్గొన్నారు.

# బోనమల పీర్ల పండుగలో సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం, జులై 27ప్రభాతవార్త:



మండలంలోని బోనుమల గ్రామ కస్పాలోని పీర్ల పండుగలో గురువారం 8వ రోజు ఉత్సవాలలో మాజీ టీడీపీ పాలక మండలి సభ్యులు, రాయచోటి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొని మొక్కుకొని చదివింపులు చేశారు. ఈయనకు ముస్లిం సోదరులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మయానా ఇర్షాద్ ఖాన్, ఆనీఫ్, అజంతు ల్లా, జాఫర్, లాలూ సాబ్, గౌస్ మొద్దీన్, అక్బర్, ఫిరోజ్, మస్తాన్, మాజీ సర్పంచ్ మల్లికార్జున, రాంప్రసాద్, బడిశెట్టి రవి, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో

సంబేపల్లె, జులై 27, ప్రభాతవార్త:



కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల జిల్లా పరిషత్ హైస్కూలు సమీపంలో గురువారం ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ఆటో ఢీకొన్న సంఘటనలో భారతి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే శెట్టిపల్లి గ్రామం తాటికుంట హరిజనవాడకు చెందిన భారతి దేవపట్లలో సంతకు వెళ్లేందుకు దేవపట్ల మిట్ట వద్ద రాయచోటి వైపు నుంచి అంగడి సరుకులతో వస్తున్న ఆటో ఎక్కినట్లు తెలిపారు. ఆటో జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో రోడ్డు పక్క ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.